ప్రజాశక్తి
గురువారం 29 ఫిబ్రవరి 2024
5
విజయనగరం



15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లా, మండల పరిషత్‌లకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల అయినట్టు జెడ్‌పి సిఇఒ కె.రాజ్‌కుమార్ తెలిపారు. జిల్లాపరిషత్‌కు మొదటి వాయిదా కింద టైడ్, బేసిక్ గ్రాంట్లు కలసి మొత్తం రూ.8.11 కోట్లు విడుదల మొదటి ఇన్‌స్టాల్ మెంట్ కింద టైడ్, బేసిక్ గ్రాంట్లు కలసి రూ.8,12,85,870 విడుదలైనట్లు పేర్కొన్నారు.

చట్టాల్లో మార్పులతో

భూ హక్కు కోల్పోయే ప్రమాదం

- భూమి సాధించేవరకూ పోరాడాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం



సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు లోకనాథం

ప్రజాశక్తి-మెంటాడ

ఇటీవల కాలంలో కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం భూ చట్టాలలో తీసుకొచ్చిన మార్పుల వల్ల భూమిపై హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన బుధవారం 'భూ చట్టాలు..పేదలు..' సిపిఎం వైఖరిపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా గిరిజన, దళితుల పేద బతుకుల్లో మార్పు రావడం లేదన్నారు. దీనికి ఇప్పటివరకు పాలించిన పాలకులే కారణమన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ భూములను ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు వీలుగా చట్టాలు తెచ్చారని, భవిష్యత్తులో పోడు భూమి నుంచి గిరిజనులను దూరం చేస్తారని తెలిపారు. 1/70 చట్టం ప్రకారం డి- పట్టా భూములు పేదలకు దక్కే అవకాశం ఉన్నా రెగ్యులరైజేషన్ పేరుతో భూమిని భూస్వాములు పెత్తందారుల చేతుల్లో పెట్టడానికి జగన్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. అన్నింటికీ గ్యారెంటీ ఉందని చెబుతున్న ముఖ్యమంత్రి జగన్ పేద భవిష్యత్తు మాత్రం గ్యారెంటీ ఇవ్వడం లేదన్నారు. కొత్తగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ చట్టం వల్ల మనకున్న భూమికి మనమే ఆధారాలు తెచ్చుకోవాలని, లేకపోతే హైకోర్టుకు న్యాయ పోరాటానికి వెళ్లాలని అన్నారు. 'పేదలు హైకోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుందా?' అని ప్రశ్నించారు. 'పేదలంతా భూములను వదులుకొని పేదరికంలోకి మగ్గాల్సిన పరిస్థితి పాలకులు తీసుకొస్తున్నారని' అన్నారు.

గిరిజన ప్రాంతమైన ఈ మండలాన్ని షెడ్యూల్ ఏరియాలో చేర్చకుండా గిరిజనులకు భూమి లేకుండా చేశారని తెలిపారు. ఐటిడిఎ పరిధిలో చేర్చాలని చాలా కాలంగా గిరిజనులు పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గిరిజన మంత్రులు కూడా అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వటం లేదని, పట్టాలున్నా భూమిని చూపడం లేదన్నారు. కబ్జాకు గురైన భూములను తిరిగి పేదలకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. నిజంగా పేదల పక్షాన వైఎస్ఆర్ ప్రభుత్వం ఉంటే తక్షణమే ఆక్రమిత భూములపై రిటైర్డ్ జడ్జితో కమిటీ వేసి, భూముల సర్వే చేసి పేదలకు భూమి దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేసే కుట్రకు మోడీ, జగన్ చూస్తున్నారని, నిధులు కేటాయింపులు తగ్గించేశారని అన్నారు. ఈనేపథ్యంలో భూమి దక్కాలి, బతుకు నిలబడాలి అంటే భూమి సాధించే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇందుకు ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు. సిపిఎం మండల నాయకులు తామరాపల్లి సోములు అధ్యక్షత జరిగిన అధ్యక్షత జరిగిన ఈ సదస్సులో ముందుగా లెనిన్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి లోకనాథం పూలమాల వేసి నివాళులర్పించారు. సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.లక్ష్మీ మాట్లాడారు. నాయకులు రాకోటి రాములు, జి.శ్రీనివాస్, రాకోటి హరికృష్ణవేణి, పెదల పెదరాం,ఎం.అప్పలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు : ఎస్పి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి ఎం.దీపిక

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన వారిపై సంబంధిత సెక్షన్లతో కేసులు నమోదు చేసి, ఆయా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేవిధంగా సాక్ష్యాలను సేకరించాలని అధికారులను ఎస్పి ఎం.దీపిక ఆదేశించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘన, వాటిపై తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై అధికారులకు న్యాయ నిపుణులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. వాహన తనిఖీలు, లాడ్జీల్లో తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి, వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. స్టేషను స్థాయిలో హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల్లో నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులను గుర్తించి, ప్రతి శనివారం వారిని స్టేషనుకు పిలిపించి, కౌన్సిలింగు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు చేసే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అనధికార మద్యం విక్రయాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం పలువురు డిఎస్పిలు, సిఐల వద్ద దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసులను సమీక్షించి పురోభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు కేసుల ఛేదనలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో అదనపు ఎస్పి అస్మా ఫర్హీన్, ట్రెయినీ ఐపిఎస్ మండ జావలి అల్ఫాన్స్, డిఎస్పిలు ఆర్.గోవిందరావు, పి.శ్రీనివాసరావు, ఎ.ఎస్.చక్రవర్తి, వీరకుమార్, డి.విశ్వనాథ్, ట్రెయినీ డిఎస్పి ఎస్. మహేంద్ర, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పబ్లిక్ ప్రాసిక్యూటరు కేశవరావు, పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను సిద్ధంగా ఉంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని, నోటికేషన్ విడుదల అయిన నుండి ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తెచ్చే వరకూ బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రీ పోల్ ఏర్పాట్లన్నిటినీ నోటిఫికేషన్ రాక ముందే పూర్తి చేయాలని తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ శాఖ నుండి కూడా సెక్టార్ అధికారులు ఉంటారని, వీరిద్దరి మధ్య సమన్వయం తో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి సెక్టార్ అధికారికి 10 నుండి 12 పోలింగ్ స్టేషన్ల పరిధి ఉంటుందని, వారి పరిధిలోనున్న పోలింగ్ స్టేషన్లను పోలీస్ అధికారులతో కలసి ముందే తనిఖీలు చేసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్లను సందర్శించి కనీస అవసరాలను పరిశీలించాలన్నారు. బూత్ నెంబర్లను వేయాలని, బిఎల్ఒ పేరు, ఫోన్ నెంబర్లను పోలింగ్ స్టేషన్ వద్ద రాయాలని తెలిపారు. పోల్ పర్సంటేజ్ ను తెలియజేయడానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఎక్కడ ఉందో గుర్తించాలని, కనెక్టివిటీ గురించి తెలపాలన్నారు. వికలాంగులకు, 80 ఏళ్ళు దాటిన వారు ఓటింగ్ కు రాలేని వారి కోసం అధికారులే వాహన ఏర్పాట్లను చేయాలని తెలిపారు. సెక్టార్ అధికారులు పోలీస్ అధికారులతో కలసి వారి పోలింగ్ స్టేషన్లకు సంబంధించి, ఏ రూట్ ఎలా ఉంది, ఏది తక్కువ దూరం వస్తుంది, ఎంత సమయం పడుతుంది తదితర అంశాలతో రూట్ మ్యాప్ లను తయారు చేసుకొని ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల రోజున అదే రూట్ లో ఈ వి ఎం లు, పోలింగ్ పర్సనల్‌లను తీసుకొని షెడ్యూల్ రూట్ లోనే వాహనాలు వెళ్ళాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ అమర్చి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జెసి కార్తీక్, డిఆర్ఒ అనిత, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పిఆర్ ఛాంబర్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు

స్థానిక సంస్థల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

- పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్
- కలెక్టరేట్ వద్ద సర్పంచ్‌ల సంఘం ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం కోట

స్థానిక సంస్థల పట్ల వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆ సంఘం ఆధ్వర్యాన సర్పంచులు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం డిఆర్ఒ అనితకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 2 నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైసిపిని ఓడిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులు, అధికారాలను, విధులను లాగేసుకున్నారని, వాటిని తిరిగి ఇవ్వాలని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గత మూడేళ్లగా అనేక పోరాటాలు చేశామని తెలిపారు. అయినా ముఖ్యమంత్రి పట్టించుకోలేదన్నారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తే పల్లెలన్నీ నాశనమైపోతాయని ఆవేదన చెందారు. ఈనేపథ్యంలో గ్రామీణ ప్రజలు మనల్ని మనం కాపాడుకోవాలని కోరారు. వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ రెండు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు సర్పంచులు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కంకణం కట్టుకోవాల న్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు, విజయనగరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సోము నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, చింతకాయల ముత్యాలు, వానపల్లి ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం

- త్వరలో టిడిపిలోకి జంప్ జిలానీ
- రంగం సిద్ధం చేసిన వైసిపి అసమ్మతి గ్రూపు
- తెలుగు తమ్ముళ్లలో గుబులు
- ఎస్.కోటలో రసవత్తర రాజకీయం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఔను...! చాలా మంది ఊహిస్తున్నట్టే ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైసిపిలోని అసమ్మతి గ్రూపు త్వరలో టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ గ్రూపునకు నాయకత్వం వహిస్తున్న నేత బహిరంగంగా చేరినా, చేరకపోయినా అనుయాయులను మాత్రం పంపేస్తారనే ప్రచారం ముమ్మరంగానే సాగుతోంది. మరో మూడు లేదా నాలుగు రోజుల్లోనే ఈ పరిణామం జరిగే అవకాశం ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును వైసిపిలో ఒక నాయకుడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. సాక్షాత్తు సిఎం చెప్పినా వినిపించుకోకుండా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. తాజాగా మరోసారి సిఎంను కలిసి ఏకంగా తెగతెంపులు చేసుకున్నట్టుగా సమాచారం. ఇప్పటికే టిడిపి నాయకులతో మంతనాలు జరిపినట్లు, భవిష్యత్తు రాజకీయ మనుగడకు ఆ పార్టీ నాయకుల నుంచి హామీ కూడా ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం... అసమ్మతి పేరుతో కొంతమందిని తీసుకుని టిడిపిలో చేరితే నియోజకవర్గ పరిధిలో రెండు మండలాల్లో ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర నామినేటెడ్, పార్టీ పదవులు కూడా తాను చెప్పినవారికి ఇవ్వడానికి ఒప్పందం కుదిరిందని చెప్తున్నారట. మిగిలిన మూడు మండలాల్లో కూడా 40శాతం పదవులు ఆయన చెప్పినవారికేనట. ఇదే విషయాన్ని తన అనుయాయులకు చెవిలోవేసి పార్టీ మార్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

తమ్ముళ్లలో అంతర్మథనం

వైసిపి అసమ్మతి గ్రూపు తమ పార్టీలో చేరబోతున్నందుకు పార్టీ ముఖ్యనాయకులకు ఒకింత ఆశాజనకంగా ఉన్నప్పటికీ, గ్రామ మండల స్థాయి నాయకుల్లో మాత్రం అంతర్మథనం మొదలైంది. ఇతర పార్టీ నుంచి వలస వచ్చే నాయకుడికి ఏకంగా రెండు మండలాల్లో పదవులన్నీ గంపగుత్తుగా కట్టబెడితే, ఆయన వెంట వచ్చిన చోటా నాయకులకే కట్టబెట్టు కుంటారని, అదే జరిగితే తమ భవిష్యత్తుకు భరోసా ఏమిటని పలువురు తెలుగు తమ్ముళ్ళు, ఇప్పటికే టిడిపిని నమ్ముకునివున్న సర్పంచులు, మాజీ సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తేలనున్న అసమ్మతి బలం

చాలా కాలంగా ఎమ్మెల్యేతో సమాన బలం గల నేత అసమ్మతిరాగం తీయడంతో నియోజకవర్గం అల్లకల్లోలంగా ఉందని, ఇది ఎప్పటికైనా ఎమ్మెల్యే భవిష్యత్తుకు ముప్పుగా పరిణమించబోతుందని కొంతమంది రాజకీయ నాయకుల్లో చర్చ నడిచింది. అయితే, ఆ అసమ్మతినేత వెనుక వైసిపి నుంచి ఎంత మంది నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు వెళ్తారో కొద్దిరోజుల్లోనే స్పష్టత రాబోతుందని ప్రస్తుతం చర్చనడుస్తోంది. అసమ్మతి గ్రూపు టిడిపిలో చేరితే స్థానిక ఎమ్మెల్యే ఓటమి అనివార్యమౌతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తుండగా, ఆయన పార్టీని వీడి వెళ్లిపోతే వైసిపికి, ఇటు ఎమ్మెల్యేకి మేలు జరుగుతుందని మరికొందరు వాదిస్తున్నారు. భవిష్యత్ పరిణామాలు ఏ విధంగా మారబోతాయో వేచి చూడాల్సిందే.



విద్యార్థుల సైన్సు ప్రదర్శనలను పరిశీలిస్తున్న విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ

అధిక దిగుబడులు సాధించేలా అవగాహన

స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్ ప్రారంభోత్సవంలో మంత్రి బొత్స

ప్రజాశక్తి-నెల్లిమర్ల

రైతులు అధిక దిగుబడులు సాధించేలా వారికి అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ స్మార్ట్ అగ్రికల్చర్, రైతు సమ్మేళనం కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స రైతులనుద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు మేలైన పంటల సాగుకు అవసరమైన మెలకువలను నేర్పాలన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్ రావు మాట్లాడుతూ తక్కువ రసాయనాలతో పంటలు పండించే విధానంపై రైతుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. పర్లాకిమిడిలో మాదిరిగా ఇక్కడ కూడా రైతు సమ్మేళనానికి శ్రీకారం చుట్టామన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ రైతులు మేలు రకం పంటలు పండించేలా అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు విశ్వవిద్యాలయంలో అమలు చేస్తొన్న నైపుణ్య కార్యక్రమాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, స్టాళ్లను మంత్రి బొత్స సత్యనారాయణ తిలకించారు. కృషి జాగ్రన్ సహకారంతో స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్, రైతు సమ్మేళనం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి. సూర్యనారాయణ రాజు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర, కృషి జాగరన్ సిఇఒ డొమినిక్, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ పుష్పలత , డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, డీన్ ప్రొఫెసర్ మురళీ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ , వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో జయకేతనం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 25న విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొన్న విజయనగరం యువకులు విజయ కేతనం ఎగుర వేశారనిజిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి శంకర్రావు, కార్యదర్శి కోరాడ శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖ భవాని గార్డెన్స్ పాత ఐటిఐ జంక్షన్ వద్ద నవ్యాంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో 80 కేజీల విభాగంలో దారపు సన్నిబాబు 5 వ స్థానం డి. రమణ 4 వ స్థానం , 55 కేజీ ల విభాగంలో అల్లు రాజేష్ విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరిని శంకర్రావు, శ్రీనివాసరావు అభినందించారు.

జెఎన్‌టియులో జాతీయ సెమినార్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జెఎన్‌టియు గురజాడ విజయనగరం ప్రాంగణంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో సాంకేతిక సింపోజియం ఘనంగా బుధవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ కె.వి వెంకట సుబ్బయ్య పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం ద్వారా భవిష్యత్‌లో మన అభివృద్ధితో పాటూ దేశాభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈడియక్స్ వంటి ఆన్‌లైన్ కోర్సుల ద్వారా సిలబస్ ఎ దాటి వివిధ అదనపు పాఠ్యాంశాలకు సంబంధించిన జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. దీనికి సంబంధించి యూనివర్సిటీ తరుపున ఆయన పూర్తి సహాయసహకారాలను అందిస్తామన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సాంఖ్యా టెక్నాలజి సిఇఒ గోపి కుమార్ బులుసు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు పెద్ద సంఖ్యల్లో రోజువారి సమస్యలను పరిష్కరిస్తాయని అన్నారు. ఈ సంధర్భంగా సాంఖ్య టెక్నాలజీస్ రూపొందించిన డిజిటల్ బ్యాగ్‌ను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్, ఇసిఇ డిపార్టుమెంట్ హెడ్ బి.నలిని, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెరగాలి

విజయనగరం టౌన్ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవిఎన్ వెంకటరావు, రమణప్రభాత్ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా లక్ష్మీ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో బుధవారం జరిగిన సదస్సులో వారు మాట్లాడారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు వెళ్తున్నప్పటికీ మూఢ నమ్మకాలు ఉండడం బాధాకరమన్నారు. గ్రామీణల్లో సైన్సు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ వీరా స్వామి, సామాజిక కార్యకర్త అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జెవివి నాయకులు రమణప్రభాత్


రైతుభరోసా సహాయం విడుదల

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలోని రైతులకు రబీ సీజను పంటకు వైఎస్ఆర్ రైతుభరోసా పథకంలో పెట్టుబడి సాయం కింద మూడో విడత సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. జిల్లాలోని 2,623,414 మంది రైతులకు రూ.52.73 కోట్ల మొత్తాన్ని బటన్ నొక్కి జమచేశారు. అదేవిధంగా సున్నావడ్డీ పంటరుణాల పథకం కింద 46,460 మంది రైతులకు రూ. 8.894 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమచేశారు.కలెక్టరేట్ నుంచి ముఖ్యమంత్రితో వర్చ్యువల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో రైతుభరోసా పథకం ద్వారా గత ఐదేళ్ల కాలంలో రైతులు రూ.1629.35 కోట్ల సహాయాన్ని పొందారని తెలిపారు. ఐదో ఏడాదిలోనే రూ.355.29 కోట్ల రైతుభరోసా సహాయం పొందినట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గజపతినగరం మండలం శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన రైతు వై.శ్రీనివాసరావుకు ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రితో ముఖాముఖిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తాము నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని, రైతుభరోసా కేంద్రాల ఏర్పాటు ద్వారా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు గ్రామంలోనే అందించడం వల్ల నేడు రైతులంతా ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం జిల్లాలోని రైతులకు చెక్కును జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్.వి.చినప్పలనాయుడు, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, డిసిఎంఎస్ ఛైర్ పర్సన్ భావన తదితరులు అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి. సహాదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, డి.డి. అన్నపూర్ణ, ఉద్యానశాఖ ఎడి ఎవిఎస్ జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు : కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్



పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న కోలగట్ల

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. బుధవారం నెల్లిమర్ల వద్దనున్న చంపావతి వాటర్ పంప్ హౌస్ వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం నూతనంగా కొనుగోలు చేసిన 100, 40 హెచ్.పి. మోటార్లను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ నగరంలో తాగునీటికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. గతం మాదిరిగా దశలవారీగా వివిధ నదుల నుండి నీటిని ముందస్తుగా దిగుమతి చేసుకొని స్టోరేజ్ చేశామన్నారు. తోటపల్లి, ముషిడిపల్లి, గడిగెడ్డ వంటి రిజర్వాయర్‌ల నుంచి నీటిని సిద్ధంగా ఉంచామన్నారు. అవసరమైన సమయాలలో దశలవారీగా వాటిని విడుదల చేస్తూ రోజు విడిచి రోజు నీరు పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. వర్షాలు సరిగా లేకపోవడంతో నీటి లభ్యత తక్కువగా ఉందని అధికారులు అంచనా వేశారన్నారు. ఈనేపథ్యంలో రూ.21లక్షలు హెచ్చించి 100,40 హెచ్ పి మోటార్లను సిద్ధంగా ఉంచామన్నారు. వేసవిలో మోటర్లు మరమ్మతులకు గురైన పరిస్థితుల్లో అత్యవసరంగా నూతనంగా సిద్ధం చేసిన మోటార్లను వినియోగంలోకి తీసుకు వస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వి రాజేష్, జోనల్ ఇన్చార్జిలు మారం బాల బ్రహ్మరెడ్డి,దూబే, బొద్దాన అప్పారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని 46,45,48 డివిజన్లలో నూతనంగా ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. బుధవారం కణపాక, కెఎల్ పురం, గాజులరేగ ప్రాంతాలలో కొళాయి కనెక్షన్లు ప్రారంభించి ప్రజలకు నీటి వసతిని కల్పించారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, కార్పొరేటర్లు నడిపిల్లి ఆదినారాయణ, బొద్దూరు గోవిందమ్మ, తాళ్లపూడి సంతోషి కుమారి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

యువత మరోసారి మోసపోవద్దు

ప్రజాశక్తి- విజయనగరం కోట

వైసిపి ప్రభుత్వంలో యువత మరోసారి మోసపోవద్దని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి విజయలక్ష్మి అన్నారు. బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం 33 , 34 డివిజన్లలో నాగోజీపేట, ఇంద్రానగర్, బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు ఉద్యోగ అవకాలు లేవని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు ప్రకటిస్తానని హామీ ఇచ్చిన జగన్ డిఎస్‌సి పేరుతో యువతను మోసం చేయాలనీ చూస్తున్నాడని విమర్శించారు. మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు, పన్నుల భారం మోపి ప్రజలను తీవ్ర అవస్థలకు గురి చేస్తుందని అన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను హింసిస్తున్న ఈ రాక్షస పాలన నుండి మన రాష్ట్రాన్ని రక్షించకపోతే మన పిల్లల బంగారు భవిష్యత్తును కోల్పోతామని, అందుచేత అందరు సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, వేచలపు శ్రీనివాసరావు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, అవనాపు విజయ్ , పిల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో పలువురు చేరిక

1వ డివిజన్ అయ్యప్పనగర్, స్వీపర్ వీధులకు చెందిన పలు కుటుంబాలు అశోక్‌బంగ్లాలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి సమక్షంలో వైసిపి నుండి టిడిపిలో చేరాయి.

11 మందికి సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-చీపురుపల్లి

పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 11 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి బొత్స సత్యనారాయణ తరపున డాక్టర్ బొత్స సందీప్ బుధవారం గరివిడిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రాజేటి హరీష్‌కు రూ. 55వేలు, రెడ్డి లోకేష్‌కు రూ. 62 వేలు, సెనాపతి రమణకు రూ.60 వేలు, మన్నే అరుణావాసరావుకు రూ.80 వేలు, కవితకు రూ.35 వేలు, కె.అప్పలనాయుడుకు రూ.64 వేలు, గవిడి సూరికి రూ.65 వేలు, దమరసింగి గురుమూర్తికి రూ.3.00 లక్షలు, కిలారి నిషితకు రూ.35 వేలు, ఆర్.శ్రీవల్లికి రూ.1.40 లక్షలు, రెడ్డి చిన్నంనాయుడుకు రూ.26 వేలు మంజూరు కాగా ఈ మొత్తాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వలిరెడ్డి శ్రీను, ఇప్పిలి అనంత్, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, కోట్ల వెంకటరావు, తాడ్డి వేణు, మీసాల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగిన మిమ్స్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మిమ్స్ ఉద్యోగులు 29 రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమం బుధవారం కొనసాగింది. మిమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె సురేష్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని పోరాడుతుంటే యాజమాన్యం, ఏవో, హెచ్ఆర్, మాయ మాటలను చెప్పి, అబద్ధ ప్రచారాలను చేస్తూ లోపలికి రావాలని పోరాటం చేయొద్దని ఫోన్ చేసి మాట్లాడుతున్నారన్నారు. ఆ మాటలను తాము నమ్మలేమని గతంలో నమ్మి మూడు సంవత్సరాలు పాటు మోసపోయామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు, ఉద్యోగులు అప్పలనాయుడు, నాగభూషణం, మూర్తి, బంగారునాయుడు, రామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం : రాజన్నదొర

ప్రజాశక్తి- మెంటాడ

రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వాలంటీర్ల వందనం సేవ మిత్ర పురస్కార కార్యక్రమాలు మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మండలంలో 15 గ్రామపంచాయతీలో 339 అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరాడ నాయుడు, ఎంపిడిఒ లక్ష్మీభాయ, వైస్ ఎంపిపిలు పోటంగి దుర్గ, సారికి ఈశ్వరరావు, నాయకులు లెంకలక్ష్మీనార్ నాయుడు, మండల రైతు సంఘం అధ్యక్షులు లచ్చిరెడ్డి అప్పలనాయుడు, మండల పార్టీ నాయకులు రాయపల్లి రామారావు, దాట్ల హనుమంతరాజు, కనిమెరక త్రినాథ్, వీర నాయుడు, పాడి వరహాలమ్మ, రేగిడి రాంబాబు, సర్పంచులు, ఎంపిటిసీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్సిఎస్ చక్కెర పరిశ్రమను తెరిపించండి

బొబ్బిలి: ఎన్సిఎస్ చక్కెర పరిశ్రమను తెరిపించాలని లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర్ డిమాండ్ చేశారు. లచ్చయ్యపేట చక్కెర పరిశ్రమను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కెర పరిశ్రమ మూతపడడంతో చెరకు రైతులు ఇబ్బందులు పడడంతో పాటు కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. చక్కెర పరిశ్రమను తెరిపించి రైతులను, కార్మికులను ఆదుకోవాలని కోరారు. జ్యూట్ పరిశ్రమలు మూతపడడంతో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. జ్యూట్ పరిశ్రమను తెరిపించాలని లేదంటే నూతన జ్యూట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడిందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయనతో సమాచార హక్కు చట్టం కమిటీ ఉపాధ్యక్షులు డి.సురేష్ ఉన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

బొబ్బిలి: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి హెచ్చరించారు. పట్టణంలోని సంఘపేట, చాకలిపేటలో పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధించాలని శానిటేషన్ ఉద్యోగులను ఆదేశించారు. ఇంటింటికి వెళ్ళి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని కోరారు. రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులను కోరారు.

ప్రజల కోసమే వైద్య శిబిరాలు

బొబ్బిలి: ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ అన్నారు. గొల్లపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సావు శారద, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎడ్ల పరుగు

వేపాడ : మండలంలోని నల్లబిల్లిలో భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామివారి కళ్యాణ తీర్థ మహోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు పందేలు ఆకట్టుకున్నాయి. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీల్లో 16 ఎడ్ల జతలు పాల్గొని తలపడ్డాయి. విజేతలకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నివారణపై అవగాహన

బొబ్బిలి: హెచ్ఐవి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వైడిఒ నెట్వర్క్ ఆధ్వర్యంలో బుధవారం రాజా కళాశాలలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైడిఒ నెట్వర్క్ ప్రతినిధి కె.ఉమ మాట్లాడుతూ హెచ్ఐవి పిల్లలకు తల్లిపాలు ద్వారా సోకే ఎయిడ్స్‌గా మారుతుందన్నారు. ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. హెచ్ఐవి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు అపాలి

పూసపాటిరేగ : మండల కేంద్రంలోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఇరిగేషన్ స్థలంలో అక్రమ నిర్మాణాలను ఆపాలని వీఆర్ఓ రామకృష్ణ తెలిపారు. పాత హైవే స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్న నేపథ్యంలో పలువురు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో వారు వెంటనే ఆ స్థలం వద్దకు వెళ్లి అక్రమంగా నిర్మాణం చేయొద్దని తెలిపారు. ఎవరైనా నిర్మాణం చేసినా జెసిబితో ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. నిర్మాణం చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చి ఆపకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాంతో నిర్మాణాలను ఆపేశారు. ఆయనతోపాటు సర్వేయర్ సిహెచ్. గణపతిరావు ఉన్నారు.

ఆకట్టుకున్న కోలాట నృత్యాలు

భోగాపురం: మండలంలోని గొల్లపేట గ్రామంలో ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన కోలాటం నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామంలో టిటిడి నిధులతో సంపత్ వినాయక టెంపుల్‌ను నిర్మించారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఈ ఆలయం ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ గొర్లే మురళి, సూర్య తేజ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పలు బృందాల పరిశీలన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

స్థానిక రామతీర్థం కూడలిలోని ఎంపిపి పాఠశాలను ఎన్‌సిఇఆర్‌టి బృందం బుధవారం సందర్శించింది. ఈ బృందంలో ఎస్‌సిఇఆర్‌టి ప్రొఫెసర్ కేశిరాజు శ్రీనివాస్, ఆల్డో (సీనియర్ కరిక్యులం డిజైన్ మేనేజర్, ఐ.బి), మైఖేల్ (అసోసియేట్ మేనేజర్, అసెస్మెంట్ ఆపరేషన్స్ ఐ.బి.) ఉన్నారు. ఈ బృందం పాఠశాలలో బోధనాభ్యాసన విధానాన్ని పరిశీలించి ప్రతీ తరగతికి వెళ్ళి పిల్లలతో ముచ్చటించారు. విద్యార్థులు అభ్యసించే విధానాన్ని పక్కనే కూర్చుని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయునితో బోధనా విధానాలు గురించి మాట్లాడారు. ఐ.బి. బృందం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్‌కుమార్‌తో విద్యా ప్రణాళిక, భోధనాభ్యాసన విధానాలు, ఉపాధ్యాయ శిక్షణలు తదితర అంశాలపై చర్చించారు. ఎఎంఒ పి.ప్రసాదరావు, సిఎంఒ వి ఆదినారాయణతో విద్యాసంబంధ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ ఎన్.తిరుపతి నాయుడు, ఎంఇఒలు సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ స్థానిక స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సి.ఎచ్.ఆనంద మూర్తి, ఎంపిపి పాఠశాల హెచ్ ఎం జనార్ధన రావు పాల్గొన్నారు.

రూ.431 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

జిల్లాలో నాడు నేడు ద్వారా రూ.431 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరిగిందని రాష్ట్ర విద్యా సంక్షేమ మౌళిక సదుపాయాల కల్పనా సంస్థ చైర్మన్ యనమల నాగార్జున అన్నారు. బుధవారం ఆయన స్థానిక బాలికొన్నత పాఠశాలలోని నాడు నేడు పనులు పరిశీలించారు. పేదలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టి, అధునాతన బోధనా విధానలను విద్యార్థులకు కల్పించాలనే ఆలోచన దేశంలోనే ప్రప్రథమంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపి ఇడబ్ల్యుఐడిసి



రామభద్రపురం: పుస్తకాలను పరిశీలిస్తున్న బృంద సభ్యులు

డైరెక్టర్ బమ్మిడి లక్ష్మీ, ఈఈ డివియన్ మూర్తి, డిఇ వేణుగోపాల్, ఎఇ జూన్సన్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమన్వయ అధికారి ఆకస్మిక తనిఖీ

వేపాడ: స్థానిక గురుకుల పాఠశాలను గురుకులాల జిల్లా సమన్వయాధికారి పద్మజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందు పదో తరగతి విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌ను పరిశీలించారు. పది, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సిద్ధపడాలో వివరించారు. అరగంట ముందు పరీక్షకు హాజరు అవ్వాలని, ముందుగా వచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో పూర్తి శ్రద్ధ వహించి, ఎగ్జామినేషన్ టైంలో ఆర్‌టిసి బస్‌లో జాగ్రత్తగా తీసుకుని వెళ్లి తీసుకుని రావాలన్నా సూచించారు.

పాఠశాలను సందర్శన

మండలంలోని వెల్దాం ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ జి.జగదీశ్వరరావు బుధవారం పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్స్, తెలుగు, ఇంగ్లీష్ రైమ్స్ చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేతలు, టేబుల్స్, ఉపాధ్యాయుల డైరీలు, మధ్యాహ్న భోజనం వంటివి పరిశీలించారు.

విద్యార్థుల్లో అభ్యాసన ప్రక్రియ మెరుగు పరచాలి

రామభద్రపురం: ప్రతీ విద్యార్థిలో అభ్యాసనాభివృద్ధి పెంపొందించేలా భోధనా పద్ధతులు ఉండాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు తమ భోధన ప్రక్రియలో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ఉండాలని ఎపి విద్యాశాఖ భోధనాభివృద్ధి పథకం రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్.ఉపేంద్రరెడ్డి అన్నారు. బుధవారం భూశాయవలస కస్తూరీభా గాంధీ బాలికల కళాశాలను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి విద్యార్థినిలను పలు అంశాలపై, వారి అభ్యాసనలపై ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. 6,7,8 తరగతుల వారీగా పరిశీలన జరిపి ప్రణాళిక ప్రకారం భోధన జరపాలని, ప్రతీ విద్యార్థికి చదవడం రాయడం ధారాళంగా రావాలని అన్నారు. ఉపాద్యాయుల భోధన విధానాన్ని కూడా పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రతీ పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, కార్పోరేట్ స్థాయి విద్య అందించాలని మౌలిక వసతుల కల్పనతో పాటు, విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పౌష్టికాహారంతో పాటు యోగా వంటి వ్యాయామాలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ దమయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

1894 మందికి ఇళ్ల పట్టాలు

ప్రజాశక్తి- రేగిడి /రాజాం

రాజాం నగర పంచాయతీ పరిధిలోని పాలకొండ రోడ్డులో ఎస్ఆర్ కళ్యాణ మండపంలో రాజాం నియోజకవర్గానికి సంబంధించి 1,894 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ తలే రాజేష్ సమక్షంలో రిజిస్ట్రేషన్ పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో రాజాం పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, రాజాం ఎంపిపి లావేటి సులోచన రాజగోపాల్, జెడ్‌పిటిసి బండి నరసింహులు, యాలాల వెంకటేశ్వరరావు, రేగిడి ఆమదాలవలస వైస్ ఎంపిపిలు టంకాల అచ్చంనాయుడు, వావిలపల్లి జగన్మోహన్ రావుతోపాటు నాలుగు మండలాల మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

పేదలకు అందని ఇళ్లు

నియోజకవర్గంలో రాజాంతో పాటు సంతకవిటి, వంగర, రేగిడి మండలాలకు సంబంధించి 1,894 జగనన్న ఇళ్లస్థలాలు మంజూరులో సగం మంది అర్హులు ఉన్న, మరో సగం మంది అనర్హులు ఉన్నట్లు ఇళ్లు లేని పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఇళ్లు రిజిస్ట్రేషన్ పత్రాలు పేదలకు కాకుండా పక్కా గృహాలు ఉన్న వారికే రిజిస్ట్రేషన్ పత్రాలు ఇచ్చినట్లు ఇళ్లు లేని పేద కుటుంబాలు ప్రజలు ఆవేదన చెందారు. ఆయా మండలాల్లో గత మూడున్నరేళ్లగా వైసిపి మండల నాయకులు సిఫార్సులు మేరకు ఇల్లు ఉన్న వారికి మాత్రమే జగనన్న ఇల్లు కాలనీలు మంజూరు చేశారని, అసలైన పేదలకు ఇల్లు ఇవ్వలేదని వాపోయారు. నిజమైన పేదలకు ఇల్లు స్థలాలు లేక గుడిసెలోనే జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగు మండలాలకు బుధవారం ఇచ్చిన ఇల్లు రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఇల్లు ఉన్నవారికి ఇల్లు రిజిస్ట్రేషన్ పత్రాలు అందించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన వారిపై విచారణ చేపడితే అనర్హులు ఎక్కువమంది బట్టబయలు అయ్యే సందర్భాలు ఉన్నాయని పేదలు వాపోయారు.

ఘనంగా అంతర్జాతీయ దర్జీల దినోత్సవం

ప్రజాశక్తి - రామభద్రపురం

అంతర్జాతీయ దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరికతోటలో టైలర్ సంఘం ప్రతినిధులు శీరాపు భాస్కరరావు, బొజ్జా నారాయణరావుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. సమాజంలో దర్జీలకు మంచి పేరు, ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఇటీవల రెడీ మేడ్ షాప్‌లు, ఆన్‌లైన్ వస్త్ర వ్యాపారాలు ఎక్కువ కావడంతో దర్జీల జీవితం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకొని బ్యాంకు రుణాలు, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గార నారాయణరావు, శ్రీను, కృష్ణ, చుట్టు పక్కల గ్రామాల దర్జీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టైలర్స్‌ని ప్రభుత్వాలు ఆదుకోవాలి

పూసపాటిరేగ: టైలర్స్ వృత్తిని నమ్ముకొని జీవితం గడుపుతునన్న తమను ప్రభుత్వాలు ఆదుకోవాలని పూసపాటిరేగ టైలర్స్ వర్కర్స్ సంక్షేమ సంఘ అధ్యక్షులు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ లెంక సురేష్ అన్నారు. బుధవారం ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా టైలర్ బవిరి రాంబాబు అధ్యక్షతన ఓ ప్రవేటు పంక్షన్ హాల్‌లో



పూసపాటిరేగ: మాట్లాడుతున్న నాయకులు

టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హావే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం తమ వృత్తి తమ కడుపులు నింపలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గుర్తించి తమకు ఫించన్ రూపంలో, రుణాలు రూపంలో ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్లు కానూరి బలరాం, అచ్చుత్‌రావు, సత్యా టైలర్, రాము, కిలారి రాంబాబు, కర్రి తౌడు, ఆలేటి శ్రీను, ఆంటోని మాస్టర్, రాజు, జి.సూరిబాబు, అనూరాద, రాజ్యలక్ష్మి, కనక మహాలక్ష్మి, కరుణ తదితర టైలర్స్ హజరయ్యారు.

హమాలీల వేతన ఒప్పందం చేయాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఏపి బెవరేజెస్ హమాలీలకు వేతన ఒప్పందం చేయాలని సిఐటియు నాయకులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. బుధ వారం హమాలీలకు వేతన ఒప్పందం చేయాలని కోరుతూ స్థానిక ఐఎంఎల్ డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి శంకర రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపి బెవరిజెస్ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి, పీస్ రెట్లు ఒప్పందం పూర్తి అయి 3నెలలు దాటిందని, ఇంతవరకు కొత్త కాంట్రాక్టర్‌తో కొత్త వేతన ఒప్పందం చేయాలేదని తెలిపారు. ఇప్పటికే వేతన ఒప్పందం చేయాలని రాష్ట్ర ఎండికి డిమాండు నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. దీనిలో భాగంగా అన్ని డిపోల ఎదుట నిరసన ధర్నాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కొత్తగా పీస్ రెట్లు



మాట్లాడుతున్న రెడ్డి శంకరరావు

ఒప్పందం చేయాలని, ఇన్స్యూరెన్స్ అమలు చేసి, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి రాక పోతే కచ్చితంగా సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను, డిపో కార్యదర్శి కార్తిక్‌లు పాల్గొన్నారు.

పాలక మండలి సభ్యులు సహకరించాలి

ప్రజాశక్తి - కొత్తవలస

స్థానిక మేజర్ పంచాయతీ అభివృద్ధికి పాలక మండలి సభ్యులు సహకరించాలని సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి కోరారు. పంచాయతీ ఇఒ సిహెచ్ కన్నబాబు ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో పారిశుధ్యం, నీటి సరఫరా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రతిపాదించిన అంచనా పనులు, పూర్తిచేసిన వివిధ అభివృద్ధి పనులకు సభ్యుల ఆమోదాన్ని కోరిక ప్రతిపాదించారు. గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు ఉన్న జనరల్ ఫండ్‌లో రూ.56 లక్షలు జీతాలు చెల్లించగా రూ.13.30 లక్షల నిధులు ఉన్నాయని ఇఒ కన్నబాబు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 8లక్షలతో విద్యుత్ పనులు, రూ.6.60 లక్షలతో ఫినాయిల్, బ్లీచింగ్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. పంచాయతీలో కాంట్రాక్ట్ సిబ్బందికి మూడు నెలలు, రెగ్యులర్ సిబ్బందికి ఐదు నెలల పాటు జీతాలు బకాయి ఉన్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో వీధి దీపాలు, ఆర్‌యుబిలో పారిశుధ్య పనులు పై చర్చించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ పెనగంటి వేళాంగిణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లా పరిషత్ కార్యాలయంలో ముగ్గురు వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను జెడ్‌పి చైర్మన్ ఎం.శ్రీనివాసరావు పంపిణీ చేశారు. రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన కొరికానా శృతి, కొటారి పురం గ్రామానికి చెందిన బట్న భవాని, గుర్ల మండలం చింతపల్లి పేటకు చెందిన పట్నాన సన్యాసి నాయుడుకు వీటిని అందజేశారు. ఇటీవలే బొద్దాం గ్రామానికి చెందిన బండి పార్వతి విద్యుత్ షాక్ తో మరణించగా ఆమె భర్త బండి భాస్కరరావు కు జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుండి 50 వేల రూపాయలు చెక్కును జెడ్‌పి చైర్మన్ అందజేశారు. కార్యక్రమంలో గుర్ల ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, రాజాం వైస్ ఎంపిపి నక్క వర్షిని మోహన్, బొద్దాం సర్పంచ్ ప్రతినిధి నక్క శ్రీను పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి- రేగిడి

గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు, కేంద్ర సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ మేరకు బుధవారం సంకిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇళ్ల వద్ద వంటకు ఉపయోగించే లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ నందు బ్యూటేన్, ప్రొపేన్ వాయువులు ఉంటాయనీ గ్యాస్ లీక్ గుర్తించడానికి ఇథైల్ మెర్కాప్టాన్ అనే రసాయనాన్ని కలుపుతారని తెలిపారు. వీటిలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ లీకేజీని వాసన ద్వారా గుర్తుపట్టడానికి వీలుంటుందన్నారు. లీకేజీ గుర్తించిన వెంటనే గ్యాస్ సిలిండర్‌కు అమర్చిన రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసి, లీక్ అయిన ప్రాంతంలో ఎటువంటి విద్యుత్ స్విచ్ ఆన్ గానీ, ఆఫ్ గానీ చేయరాదని, వెంటిలేషన్ ఏర్పాటు చేసిన వాతావరణంలో కలిసిపోతుందని చెప్పారు. అగ్ని ప్రమాదాలపై తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఏదేని విపత్తు, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు పాలకొండ అగ్నిమాపక కేంద్రం ల్యాండ్ లైన్ నెంబర్ 08941 260111, టోల్ ఫ్రీ నెంబర్ 101 ద్వారా సమాచారం అందించిన ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు చర్యలు చేపడతామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరడాన రామినాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు నడిపిల్లి సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కోటలో టిడిపి విజయం తథ్యం

ప్రజాశక్తి - వేపాడ



ఎస్‌కోట నియోజకవర్గంలో టిడిపి విజయం తథ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. మండలంలో ఏ కేజీపాలెంలోని తన నివాసంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డికి పాపం పండిందని ఆయన్ను సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. పదవి చేపట్టిన నాటి నుండి నేటి వరకు అరాచకాలు సృష్టించడంలో ప్రథమ స్థానం సాధించాడని, దొంగ ఓట్లు సృష్టించడం, భూ కబ్జాలకు పాల్పడడం, తప్పుడు కేసులు బనాయించడం, తనను ఎదిరించిన వారిని హత్య చేయించడం, హత్యలు చేయించిన వారిని కాపాడడం, పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచుకోవడం జగనన్నకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ప్రజాధనంతో వాలంటీర్లకు గౌరవ వేతనం ఇస్తూ, వాలంటీర్లను కార్యకర్తలుగా పని చేయించుకుంటున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే స్థానాన్ని అత్యధిక మెజార్టీతో విజయకేతనం ఎగిరేసి చంద్రబాబు నాయుడుకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఎన్నికలు ఆసన్నమవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడి పనిచేయాలని కోరారు.

సుందరపేటలో యువకుడు ఆత్మహత్య

భోగాపురం : మండలంలోని భోగాపురం పంచాయతీ సుందరపేట గ్రామానికి చెందిన ఇనపకుర్తి జగదీష్ (28) అనే యువకుడు గడ్డి మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దీనికి సంబంధించి ఎస్.ఐ సూర్యకుమారి అందించిన వివరాలు ప్రకారం.. ఇనుపకుర్తి వెంకటరావుకు ఇద్దరు కుమారులు. ఇందులో పెద్దవాడైన జగదీస్ విశాఖలో అటవీ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. సెలవుపై ఇంటికి వచ్చి గ్రామ సమీపంలోని సరుగుడు తోటలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తమ్ముడుకి ఫోన్ చేసి అమ్మ నాన్నలను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పడంతో అనుమానం వచ్చి స్నేహితులకు తెలియజేశాడు. గ్రామానికి సమీపంలో ని తోటలో అపస్మారక స్థితిలో ఉండడంతో వెంటనే సుందరపేట హాస్పిటల్ తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరం మహారాజు ఆసుపత్రికి తరలించగా మంగళవారం అర్ధరాత్రి చికిత్స పొందుతూ చనిపోయాడు. దీనిపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యంతో వ్యక్తి అరెస్టు

రేగిడి: మండలంలోని వావిలవలస గ్రామంలో బెల్ట్ షాపు నడుపుతున్న వ్యక్తి 25 మద్యం బాటిళ్లతో బుధవారం పోలీసులకు పట్టుబడ్డాడు. ఉంగరాడ మెట్ట నుంచి స్వగ్రామానికి అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకువెళ్లడంతో దాడులు జరిపి అతన్ని అరెస్టు చేశామని ఎఎస్ఐ రాజారాం తెలిపారు.

నిందితుడికి జైలుశిక్ష

విజయనగరం కోట: ఒఎల్ఎక్స్‌లో మొబైల్స్, బైకులు అమ్ముతామని మోసగించి, వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని, మోసగించిన మూడు కేసుల్లో నిందితుడు కర్రి శివరామకృష్ణకు 6నెలల జైలు శిక్ష, రూ. 1500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారని వన్‌టౌన్ సిఐ బి.వెంకటరావు తెలిపారు.

ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

ప్రజాశక్తి- గంట్యాడ

ప్రపంచంలో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో ముందంజలో ఉందని ప్రధానోపాధ్యాయులు ఎం. విజయలక్ష్మి అన్నారు. బుధవారం లెక్కడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఆమె పాల్గొని విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాక చిన్నంనాయుడు, హరికృష్ణరావు, ఎన్ని రామారావు, దేవుడు, కళ్యాణ్ కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వేపాడ: స్థానిక ఎపి ఆదర్శపాఠశాల, వేపాడ, ఎన్‌కెఆర్ పురం, సోంపురం, బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల వసతి గృహం, కెజిబివి పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్సు డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వివి చినరామ నాయుడు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్‌వి రమణమూర్తి, వసతి గృహం ప్రిన్సిపాల్ ఫోరెన్సి, కిరణ్మయి, ఎస్ఎస్ శ్రీవల్లి, హెచ్ఎం, సిహెచ్ వెంకటరావు, ఎం.శ్రీనివాసరావు, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

నెల్లిమర్ల: స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో బుధవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర వేడుకలు ఇంఛార్జి ప్రిన్స్‌పాల్ ఎన్. తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్ సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన, ఛాత్రో పాధ్యాయులు 'అవర్ నేచర్ అవర్ కన్సర్డ్' అనే అంశం పై చిత్రలేఖనం, 'విజ్ఞాన శాస్త్రం వరమా, శాపమా' అనే అంశంపై వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి. రవి కుమార్, కె. సూర్యారావు, స్టాఫ్ సెక్రటరీ డి. ఈశ్వరరావు, వివిజె సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బొబ్బిలి: పట్టణంలో సైన్స్ దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. శ్రీచైతన్య పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ ఎల్.రామలక్ష్మి, స్త్రీ, శిశువైద్య నిపుణులు వి.సునీత సైన్స్ ప్రదర్శనను ప్రారంభించారు. సైన్సుతోనే సాంకేతిక నైపుణ్యం సాధ్యమని సైన్సుపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని కోరారు. సాయినగర్ శ్రీచైతన్య విద్యా నికేతన్ పాఠశాలలో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. సైన్స్‌తో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందనలని పాఠశాల యాజమాన్య ప్రతినిధులు కొల్లి రామారావు, డి.పద్మ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. **విజయనగరం:** స్థానిక రింగ్ రోడ్డులో గల శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీచైతన్య పాఠశాలల ప్రాంతీయ పర్యవేక్షణాధికారి వి. శ్రీనివాస రావు, జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ బాలరాజు పాల్గొని పిల్లలు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరింత విజ్ఞానం పొందాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్లు కే. సత్యనారాయణ, సాయి కిషోర్, అప్పలనాయుడు, సూర్యచంద్రల తోపాటు, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొని విజ్ఞాన ప్రదర్శన విజయవంతం చేశారు.

విజయనగరం కోట: దేశాభివృద్ధిలో సైన్స్ అండ్ టెక్నాలజీ కీలకమైన పాత్ర పోషిస్తుందని నారాయణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మొయిద నారాయణరావు కొనియాడారు. బుధవారం స్థానిక గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందు విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రోజెక్టులతో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కొత్తవలస:** మండలంలోని కంటకాపల్లి జిల్లా పరిషత్తు పాఠశాలలో బుధవారం సర్ సివిరామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం ఉపాధ్యాయులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ సర్ సివి రామన్ దేశం కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **బాడంగి:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా సివి.రామన్ చిత్రపటానికి పూలమాలతో హెచ్ఎం సత్యన్నారాయణ నివాళులు అర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్ చూపరులను ఆకర్షించాయి. సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, సత్యన్నారాయణ, రామారావు, ఈశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

భోగాపురం: ఆధునిక మానవాళి అభివృద్ధికి వైజ్ఞానిక శాస్త్రం కీలకమైందని స్థానిక జెడ్‌పి హైస్కూలు హెచ్ఎం శ్రీనివాసరావు, ముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు గేదెల నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగ ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, శ్రీదేవి, ఎస్ నళిని, అనసూయ, భవాని, కే లక్ష్మణరావు, మల్లికార్జున రావు, కృష్ణ, ఎల్ పార్వతిదేవి, ఎస్ లక్ష్మి, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బుధవారం పినతాడివాడ ఎంపియుపి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 80 ప్రాజెక్టులు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు జి. రాజశేఖర్, గ్రామ సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎంపిటిసి, పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి: ప్రాజెక్టులను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

గజపతినగరం: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంఇఒ ఎస్.విమలమ్మ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. వాటి గురించి విద్యార్థులను వివరించిన తీరు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రమేష్‌కుమార్, సీనియర్ ఉపాధ్యా యులు లతా, స్కూల్ కమిటీ చైర్మన్ సోమావతి, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీదేవి, సుజాత, రమణి, ఝాన్సీ, ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. **విజయనగరం:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సైన్స్ డే వేడుకలు డాక్టర్ బి.శుభ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జనార్ధన్ నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జీ.వి.ఎస్. జైపాల్ రావు, అధ్యాపకులు వీ. రవికుమార్, డాక్టర్. బి .అప్పారావు, డాక్టర్. శ్రీవాణి, డాక్టర్ జయలక్ష్మి, సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.